
మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న హైదర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు

హైదర్‌నగర్, జూన్9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు యాదగిరి, నాయులు కుమార్‌యాదవ్, సంజీవ రావు, ప్రైవేట్‌స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణిలో జడ్‌సీకి వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

హైదర్‌నగర్, జూన్9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్‌లోని సమస్యలపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు సీపీఐ నేతలు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఇదే సమస్యపై ఇప్పటి వరకు మూడు సార్లు ఫిర్యాదు చేశామని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తులపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఫిర్యాదు చేస్తే కనీస స్పందన లేదని రోడ్డు వెడల్పు చేసి వాహనాల పార్కింగ్ కోసం వాడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కార్యవర్గ సభ్యులు కృష్ణ, శ్రీనివాస్, మనోహరచారి, ప్రజానాట్యమండలి బాబు, ప్రభాకర్, యాదయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి ఆస్‌బెస్టాస్ కాలనీ నుంచి బస్తీ బాట

కూకట్‌పల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో మంగళవారం నుంచి బస్తీ బాట నిర్వహిస్తున్నామని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీ నుంచి బస్తీ బాట ప్రారంభిస్తున్నామని తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.


మహేష్‌కు శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

జయశంకర్ కాలనీ అధ్యక్షుడిగా మహేష్

హైదర్‌నగర్, జూన్9 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని జయశంకర్ కాలనీలో జరిగిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మహేష్ కాలనీ వాసులతో కలిసి సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌ను కార్పొరేటర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా కాలనీ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంకిపాటికి ప్రొఫెసర్‌గా పదోన్నతి


డా.కంకిపాటి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా.కంకిపాటి శ్రీనివాసరావుకు ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది. 2016 రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు కూడా అందుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆయన జర్నల్స్ ప్రచురితమయ్యాయి. వాణిజ్య, ఆర్థిక, నైపుణ్య, సాంఘిక, సామాజిక అంశాలపై ప్రసంగాలు ఇస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందడం పట్ల ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా.అలివేలు మంగమ్మ, వైస్‌ప్రిన్సిపాల్ దాసా కరుణాకర్, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

రోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ (రంగధాముని చెరువు) రోడ్డుపై ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. 35-40 సంవత్సరాలు ఉన్న వ్యక్తి నీలిరంగు చొక్కా, నిక్కర్ ధరించి ఉన్నాడని కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు. డయల్ 100కు స్థానికులు ఫోన్‌చేసి చెప్పడంతో పెట్రోలింగ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాపు సంఘం సర్వసభ్య సమావేశం 14న

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు మోటేపల్లి భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి డేగల నాగేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. జేఎన్‌టీయూ టూ హైటెక్‌సిటీ రోడ్డులోని బీఎస్‌ఆర్ కాంప్లెక్స్‌లో శనివారం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి కాపు సంఘం పెద్దలు, రాజకీయ నాయకులు, యువత హాజరు కావాలన్నారు. ఇందులో సంఘం నూతన కమిటీ ఎన్నిక ఉంటుందన్నారు.

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి

గచ్చిబౌలి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలన అస్తవ్యస్తంగా తయారైందని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర బీసీ ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేరి రాంచందర్‌యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అధికారులదే ఇష్టారాజ్యమైందన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పాలన పూర్తిగా కుంటుబడిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీ నేత వాకాటి శ్రీహరిముదిరాజ్‌కు మంత్రి పదవి ఇవ్వడం హర్షణీయమన్నారు.

పరికరాలు ఇలా.. ఫిట్‌నెస్ ఎలా?

- ఓపెన్ జిమ్‌లలో విరిగి పోయిన పరికరాలు
- సరైన నిర్వహణ లేక స్థానికుల నిరాశ


గాయత్రి నగర్ రాక్ గార్డెన్ పార్కులో విరిగి పోయిన ఎలిప్టికల్ వాకర్


రాక్ గార్డెన్ పార్కులో మొరాయించిన 'ఏయిర్ వాకర్'

అల్లాపూర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): పార్కులు, గార్డెన్‌లను అభివృద్ధి చేసి ప్రజలకు ఫిట్‌పట్ల అభిరుచి పెంపొందించే దిశగా పలు కాలనీల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. అయితే ఆయా జిమ్ముల్లోని పరికరాలు విరిగి పోయి ఉండటంతో తూతూ మంత్రంగా ఓపెన్ జిమ్‌లో వ్యాయామాలు చేయాల్సివస్తుంది. మహిళలు, వృద్ధులతో సహా యువకులు కూడా నిత్యం ఓపెన్ జిమ్‌లోని పరికరాలను ఉపయోగించుకుని ఫిట్‌నెస్ పట్ల తమకున్న ఆసక్తి తీర్చుకునేవారు. ఇదిలా ఉండగా కొన్ని పరికరాలు విరిగి ఉండటం, సరైన నిర్వహణ లేకపోవటంతో వారు నిరాశ చెందుతున్నారు. అసలు పార్కులు ఉన్నవే అతి కొద్ది సంఖ్యలో, ఉన్న వాటిల్లో కూడా ఇలా ఓపెన్ జిమ్‌లలో వ్యాయామ పరికరాలు పనిచేయకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు ఓపెన్ జిమ్‌లోని పరికరాలను రిపేరు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

చెరువు సుందరీకరణ పనులపై జాప్యమెందుకు?

అధికారుల తీరుపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసహనం


ఓల్డ్‌బోయినపల్లిలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితోనే కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డ్ బోయినపల్లిలో సోమవారం ఎమ్మెల్యే అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా బోయినపల్లి చెరువు సుందరీకరణ పనులను పరిశీలించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై అసహనం వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితమే చెరువు సుందరీకరణకోసం రూ.17 కోట్లు కేటాయించి, గుర్రపుడెక్క తొలగించి, బతుకమ్మ కుంటను అభివృద్ధి చేశామన్నారు. చెరువువద్ద మట్టిని చూసిన ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

డ్రైనేజీ, మౌలిక వసతులపై వినతులు

ఓల్డ్ బోయినపల్లిలో కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ ఇంటివద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పలు కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. వారి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. కాలనీవాసుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రోడ్డు విస్తరణ పనులను కూడా త్వరలో చెపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు శాంతిభద్రతల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.

శివాలయంలో పూజలు

కూకట్‌పల్లి గ్రామంలోని శివాలయంలో మాధవరం సోమవారం స్వామి వారిని దర్శించుకొని అభిషేకం చేశారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, మాజీ చైర్మన్ తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఆస్తులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు

రైల్వే పోలీస్ అధికారి, ఆర్పీఎఫ్ సీఐ రవిబాబు


బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ పరిసరాల్లో రూల్స్ అతిక్రమించిన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న ఆర్పీఎఫ్ సీఐ రవిబాబు

అల్లాపూర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రైల్వే పోలీస్ అధికారి, లింగంపల్లి స్టేషన్ సీఐ రవిబాబు బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్, పరిసరాల్లో సిబ్బందితో కలిసి సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, రైల్వే ఆస్తులను కాపాడాలని, వాటిని ధ్వంసం చేసినా, రైల్వేకు నష్టం వాటిల్లేలా ప్రవర్తించినా కఠిన చర్యలుంటాయని ఆకతాయిలను హెచ్చరించారు.

ఇటీవల బోరబండ ఎంఎంటీఎస్ పరిసరాల్లో మత్తు, గంజాయి సేవించి కొంతమంది హల్‌చల్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఆదివారం కూడా కదులుతున్న రైలుపై రాయితో దాడి చేయడంతో అద్దం ధ్వంసం అయినట్టు ఫిర్యాదు రావడంతో తాము రెండు రోజులు తనిఖీ చేపట్టామన్నారు. రెండు రోజులనుంచి 15 మంది ఆకతాయిలు, ట్రెస్‌పాసర్లను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నామన్నారు.

రైల్వే ట్రాకు మీద నడవటం, ట్రాకును దాటటం కూడా రైల్వే చట్టం సెక్షన్ 147 ప్రకారం నేరమని గుర్తుచేశారు. ఇదే సందర్భంలో రైల్వే నిబంధనలను అతిక్రమించిన పలువురికి అక్కడిక్కడే కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆపరేషన్‌లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల గురించి తెలుసుకుంటున్న మాధవరం కాంతారావు

ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పెరగాలి

బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా ప్రిన్సిపాళ్లు, ఫ్యాకల్టీ కృషి చేయాలని బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఈ మేరకు సోమవారం కూకట్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను స్థానిక బీజేపీ నాయకులతో కలిసి కాంతారావు సందర్శించారు. 2024-25 సాధించిన ఫలితాలు, కళాశాలల్లో మౌలిక వసతులు, 2025-26 జరుగుతున్న అడ్మిషన్ల తీరుపై క్షేత్రస్థాయిలో ఉద్యోగులనడిగి తెలుసుకున్నారు. పేదల పిల్లలకు సర్కారు కళాశాలలు వరం అని, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఫ్యాకల్టీపై ఉందన్నారు. ఏఐ ఆధారిత విద్యాబోధన, ఆటస్థలం, లైబ్రరీ వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, నాయకులు భగవంత్ రెడ్డి, గోపీ, సూరిబాబు, వెంకట రమణ, జగదీష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై హత్యాయత్నం

- పుట్టినరోజు వేడుక పేరుతో పిలిచి.. రాడ్లతో మూకుమ్మడి దాడి
- గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు


చికిత్స పొందుతున్న బాధితులు

జీడిమెట్ల,జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఇద్దరిపై హత్యాయత్నం జరిగింది. పుట్టిన రోజు వేడుకల పేరుతో ఇంటికి పిలిపించి మద్యం తాగించి ఇనుపరాడ్లతో మూకుమ్మడి దాడి చేశారు. పాత కక్షలను మనసులో పెట్టుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగార్జునసాగర్ జిల్లా, ఇందిరమ్మకాలనీకి చెందిన కె.ప్రదీప్ సింగ్ (34) 15 సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చాడు. అతనికి స్పాసెంటర్ నిర్వహిస్తున్న మాయ అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి స్పాసెంటర్ నిర్వహిస్తున్నారు. ఈ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం తెలుసుకున్న ప్రదీప్ సింగ్ భార్య పింకీ అనేకసార్లు భర్తను వారించింది. అయినా కూడా వినకుండా షాపూర్‌నగర్ సంజయ్‌గాంధీనగర్ నివాసముంటున్న మాయతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆమె భర్త వెంకటరమణ.. ప్రదీప్‌సింగ్‌పై పగ పెంచుకున్నాడు. ఎలాగైనా అంతమొందించాలని పథకం పన్నాడు. ఈనెల 8వరాత్రి తన భార్య పుట్టిన రోజు వేడుకల పేరుతో ప్రదీప్‌సింగ్‌ను ఇంటికి పిలిచారు. తన స్నేహితుడు సూరజ్ సింగ్‌తో కలిసి అతను హాజరయ్యారు. అందరూ కలిసి మద్యం తాగారు. ఈ క్రమంలో ప్రదీప్‌సింగ్, సూరజ్‌సింగ్‌లను వెంకటరమణ, మరికొందరు రాడ్లతో హత్యాయత్నానికి యత్నించారు. ఈ దాడిలో ఆ ఇద్దరు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర గాయాల పాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ప్రదీప్‌సింగ్ భార్య పింకీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

'ప్రజావాణి' సమస్యలకు పరిష్కారం : జడ్సీ

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై సత్వరమే పరిష్కరిస్తామని జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ అన్నారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో ప్రజల నుంచి 11 ఫిర్యాదులు స్వీకరించారు. టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, అడ్మిన్ విభాగాలపై సంబంధిత అధికారులతో జడ్సీ సమీక్ష నిర్వహించారు. సమస్య ఏదైనా సరే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జోనల్ అధికారులను ఆదేశించారు.


ఎల్లమ్మబండ ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

టీబీ పై అవగాహన ర్యాలీ

హైదర్‌నగర్, జూన్9 (ఆంధ్రజ్యోతి): ఎల్లమ్మబండలోని పీహెచ్‌సీ సమీపంలో టీబీ ముక్తిభారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోమవారం ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొని టీబీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ వ్యాధిని గుర్తించే ఏఐ ఎక్స్‌రే టెస్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయచంద్ర మాట్లాడుతూ, వ్యాధి లక్షణాలపై అవగాహన కలిగివుండాలని, దగ్గినప్పుడు రక్తం లేదా శ్లేసం రావడం, శ్వాస తీసుకున్నప్పుడు, దగ్గుతున్నప్పుడు చాతినొప్పి, బరువు తగ్గడం, అలసట, జ్వరం ముఖ్యంగా సాయంత్రం, రాత్రిపూట రావడం, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తామని తెలిపారు. ఇలాంటి సమయంలో వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి శ్రీదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

- మేయర్‌ను కోరిన కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్


మేయర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

గచ్చిబౌలి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్, హఫీజ్‌పేట్, కొండాపూర్ డివిజన్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ మేయర్ విజయలక్ష్మిని కోరారు. ఈ మేరకు ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. శ్మశానవాటికలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, నూతన హంగులతో అభివృద్ధి చేయాలని కోరారు. హఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డు గోతులమయంగా తయారైందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నల్లగండ్ల పెద్ద చెరువు అభివృద్ధి, చెరువు నుంచి భెల్ చౌరస్తా వరకు గల నాలా అభివృద్ధి పనులపై చర్చించినట్లు జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది లు పడకుండా చర్యలు తీసుకోవాలని మేయర్‌ను కోరినట్లు ఆయన వెల్లడించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేసేలా జాతీయ విద్యావిధానం : జస్టిస్ చంద్రకుమార్

మియాపూర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): నూతన జాతీయ విద్యావిధానం కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేసే విధంగా ఉందని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్రస్థాయి విద్య, వైద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మియాపూర్ డివిజన్‌లోని ఎంఏనగర్ కార్యాలయంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.


ఆదర్శనగర్‌లో పర్యటిస్తున్న రాగం నాగేందర్‌యాదవ్

ఆదర్శనగర్‌లో కార్పొరేటర్ రాగం పర్యటన

గచ్చిబౌలి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ ఆదర్శనగర్‌లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 23, వంకాయ 23, బెండకాయ 40, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 25, కాకరకాయ 38, బీరకాయ 35, క్యాబేజీ 15, బీన్స్ 85, క్యారెట్ 40, గోబి పువ్వు 28, దొండకాయ 23, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 23, క్యాప్సికం 61, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 33, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 30-40, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సమస్యలు పరిష్కరించండి

● మేయర్‌ను కోరిన కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్



మేయర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

గచ్చిబౌలి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్, హఫీజ్‌పేట్, కొండాపూర్ డివిజన్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ మేయర్ విజయ లక్ష్మిని కోరారు. ఈ మేరకు ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. శ్మశానవాటికలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, నూతన హంగులతో అభివృద్ధి చేయాలని కోరారు. హఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డు గోతుల మయంగా తయారైందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నల్లగండ్ల పెద్ద చెరువు అభివృద్ధి, నల్లగండ్ల చెరువు నుంచి బెల్ చౌరస్తా వరకు గల నాలా అభివృద్ధి పనులపై చర్చించినట్లు జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని మేయర్‌ను కోరినట్లు ఆయన వెల్లడించారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తాం

● ఉప కమిషనర్ ప్రశాంతి

గచ్చిబౌలి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో ప్రజలు విన్నవించిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. సర్కిల్ పరిధిలోని గోపీనగర్‌లో మురుగునీటి కాలువలు పొంగిపొర్లుతున్నాయని, నాలాల్లో పూడికతీత పనులు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆమె వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొండాపూర్, శ్రీరాంనగర్, అంజయ్యనగర్‌లలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఫిర్యాదు అందిందని, పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేసేలా జాతీయ విద్యావిధానం

● జస్టిస్ చంద్రకుమార్

మియాపూర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): నూతన జాతీయ విద్యావిధానం కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేసే విధంగా ఉందని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్రస్థాయి విద్య, వైద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మియాపూర్ డివిజన్‌లోని ఎంఏనగర్ కార్యాలయంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయలని కోరారు.



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న మహేష్‌యాదవ్

'ప్రజావాణి ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు'

చందానగర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సమస్యలు పరిష్కారం కావడం లేదని బీజేపీ నాయకుడు మహేష్‌యాదవ్ ఆరోపించారు. హఫీజ్‌పేట్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ప్రజలు అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ఆ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ఫిర్యాదు చేశారు.


మహేష్‌కు శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

జయశంకర్‌కాలనీ అధ్యక్షుడిగా మహేష్

హైదర్‌నగర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని జయశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌ను కార్పొరేటర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి కాలనీ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి

మియాపూర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బీరంగూడకు చెందిన బాలసం యోహాన్ (38) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం యోహాన్ భార్య రూత్‌కుమారితో కలిసి ద్విచక్రవాహనంపై బీరంగూడ నుంచి మియాపూర్ కల్వరి టెంపుల్‌కు వెళ్తున్నాడు. మార్గమధ్యలో మదీనాగూడలో చెప్పులు కొనేందుకు వారు బాటా షోరూమ్ ఎదురుగా జాతీయ రహదారి పక్కన వాహనాన్ని పార్క్ చేశారు. అనంతరం జాతీయ రహదారిని దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టింది. దీంతో యోహాను కిందపడగా వెనుక నుంచి వచ్చిన మరో ద్విచక్రవాహనం అతనిపై నుంచి వెళ్లింది. తీవ్ర గాయాలు కావడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడి భార్య రూత్‌కుమారికి స్వల్ప గాయాలయ్యాయి. యోహాన్ మృతికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మృతుడి బావ మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

విష ద్రవాలతో అవస్థలు

● ఇంటిగ్రేటెడ్ గార్బేజ్ కలెక్షన్ పాయింట్ నుంచి వస్తున్న విష ద్రవాలు
● తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
● ఎండిపోతున్న మొక్కలు
● ఫిర్యాదులకు స్పందించని అధికారులు



గార్బేజ్ కలెక్షన్ పాయింట్

చందానగర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలోని హుడాకాలనీలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ గార్బేజ్ కలెక్షన్ పాయింట్ నిర్వహణ సరిగా లేకపోవడంతో పరిసర ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ కాలనీల నుంచి తీసుకువచ్చిన చెత్తాచెదారం ఈ పాయింట్ వద్ద ప్రెస్సింగ్ చేయడంతో వచ్చిన వ్యర్థాలను కైత్లాపూర్ తీసుకొని వెళ్తారు. అయితే ఈ ప్రక్రియలో వచ్చిన విష ద్రవాలను పరిసర ప్రాంతాల్లోకి వదలండంతో తీవ్ర దుర్వాసన వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


పైపులతో వదులుతున్న విషద్రవాలు


ఎండిపోయిన మొక్కలు

ఎండిపోయిన చెట్లు

హుడాకాలనీ ఇంటిగ్రేటెడ్ గార్బేజ్ కలెక్షన్ పాయింట్ నుంచి వచ్చే విష ద్రవాలు భూమిలో కలవకుండా సంపును ఏర్పాటు చేసి అందులో వదులాలి. అందులో సంపు కింద భాగంలో వ్యర్థాలు పెరుకుపోతాయి. ద్రవంను నేరుగా భూగర్భ డ్రైనేజీలోకి వదలాలి. ప్రారంభంలో అలానే చేశారు. రానురాను మంజీరా పైప్‌లైన్ పై నుంచి పరిసర ప్రాంతాలకు వదులుతున్నారు. దీంతో విషద్రవాలు ప్రవహించిన ప్రాంతంలో ఉన్న చెట్లు ఎండిపోయాయి. దీనిపి బట్టి ఈ విషద్రవాలు ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవచ్చు.

పట్టించుకోని అధికారులు

విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ప్రారంభంలోనే ఇక్కడ దీనిని ఏర్పాటు చేయవద్దని స్థానికులు వ్యతిరేకించినా సమస్యగా మారితే ఇక్కడి నుంచి పాయింట్‌ను తొలగిస్తామని అధికారులు నమ్మించారు. ఇప్పడు మాత్రం ఇక్కడి నుంచి తొలగించాలని వేడుకుంటున్నా పట్టించుకోవడంలేదని పలు కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


కాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్, జలమండలి అధికారులు

మియాపూర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐకాలనీ, ప్రగతి ఎన్‌క్లేవ్, మియాపూర్ విలేజ్‌లో సోమవారం జలమండలి అధికారులతో కలిసి భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరా సమస్యలను పరిశీలించారు. కాలనీలో మ్యాన్‌హోల్స్ నుంచి పొంగిపొర్లుతున్న మురుగునీరు, తాగునీటి పైపులైన్ లీకేజీ తదితర సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్, దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీవాసులు గతంలో కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, వాటిని పరిష్కరించేందుకు అధికారులతో కలిసి పర్యటిస్తున్నట్లు తెలిపారు. జీఎం నారాయణ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.


ఆదర్శనగర్‌లో పర్యటిస్తున్న రాగం నాగేందర్‌యాదవ్

ఆదర్శనగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ రాగం

గచ్చిబౌలి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ ఆదర్శనగర్‌లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి, ఇంజనీర్లు పాల్గొన్నారు.

టీబీ లక్షణాలపై అవగాహన అవసరం

● డాక్టర్ విజయచంద్ర


టీబీ అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, వైద్య సిబ్బంది

హైదర్‌నగర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ఎల్లమ్మబండలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొని టీబీపై అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయచంద్ర మాట్లాడుతూ.. వ్యాధి లక్షణాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. దగ్గినప్పుడు రక్తం లేదా శ్లేసం రావడం, శ్వాస తీసుకున్నప్పుడు, దగ్గుతున్నప్పుడు ఛాతినొప్పి, బరువు తగ్గడం, అలసట, జ్వరం, ఆకలి లేకపోవడం, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి శ్రీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు

హైదర్‌నగర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు యాదగిరి, కుమార్‌యాదవ్, సంజీవరావు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి

గచ్చిబౌలి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలన అస్తవ్యస్తంగా తయారైందని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర బీసీ ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేరి రాంచందర్‌యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అధికారులదే ఇష్టారాజ్యమైందన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పాలన పూర్తిగా కుంటుబడిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీ నేత వాకాటి శ్రీహరిముదిరాజ్‌కు మంత్రి పదవి ఇవ్వడం హర్షణీయమన్నారు.

చెరువు అభివృద్ధి పనుల్లో జాప్యమెందుకు?

● అధికారుల తీరుపై ఎమ్మెల్యే మాధవరం అసహనం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితోనే కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డ్ బోయినపల్లిలో సోమవారం ఎమ్మెల్యే అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా బోయినపల్లి చెరువు సుందరీకరణ పనులను పరిశీలించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై అసహనం వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితమే చెరువు సుందరీకరణ కోసం రూ.17 కోట్లు కేటాయించి, గుర్రపుడెక్క తొలగించి బతుకమ్మ కుంటను అభివృద్ధి చేశామన్నారు. చెరువు వద్ద మట్టిని చూసిన ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో జాప్యమెందుకని అధికారులను ప్రశ్నించారు.

మౌలిక వసతులపై వినతులు

ఓల్డ్ బోయినపల్లిలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఇంటివద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పలు కాలనీలవాసులు, అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. వారి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణ పనులను త్వరలో చేపట్టాలన్నారు.


బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ పరిసరాల్లో రూల్స్ అతిక్రమించిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్న ఆర్పీఎఫ్ సీఐ రవిబాబు

రైల్వే ఆస్తులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు

అల్లాపూర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రైల్వే పోలీస్ అధికారి, లింగంపల్లి స్టేషన్ సీఐ రవిబాబు బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్, పరిసరాల్లో సిబ్బందితో కలిసి సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే ఆస్తులను కాపాడాలని, వాటిని ధ్వంసం చేసినా, రైల్వేకు నష్టం వాటిల్లేలా ప్రవర్తించినా కఠిన చర్యలుంటాయని ఆకతాయిలను హెచ్చరించారు. ఇటీవల బోరబండ ఎంఎంటీఎస్ పరిసరాల్లో గంజాయి మత్తులో కొంతమంది హల్‌చల్ చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఆదివారం కూడా కదులుతున్న రైలుపై రాయితో దాడి చేయడంతో అద్దం ధ్వంసం అయినట్టు ఫిర్యాదు రాగా తాము తనిఖీ చేపట్టామన్నారు. రెండు రోజుల నుంచి 15 మంది ఆకతాయిలు, ట్రెస్‌పాసర్లను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నామన్నారు. రైల్వే ట్రాక్ మీద నడవటం, ట్రాకును దాటడం కూడా రైల్వే చట్టం సెక్షన్ 147 ప్రకారం నేరమని గుర్తుచేశారు. ఇదే సందర్భంలో రైల్వే నిబంధనలను అతిక్రమించిన పలువురికి అక్కడే కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

● సెల్లార్ కోసం రోడ్డును తవ్వేసిన నిర్మాణదారుడు
● ఇబ్బందులు పడుతున్న బస్తీవాసులు
● ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు


నానక్‌రామ్‌గూడలో రోడ్డును తవ్వి సెల్లార్ ఏర్పాటు చేసిన భవనం

రాయదుర్గం, జూన్ 9(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు శృతిమించుతున్నాయి. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమ నిర్మాణాలను అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తుండటంతో అక్రమ భవన నిర్మాణదారుల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతుంది. నానక్‌రామ్‌గూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఓ భవన నిర్మాణదారుడు సుమారు వంద గజాల స్థలంలో మెయిన్ రోడ్డును ఆనుకొని సెల్లార్ తవ్వాడు. అంతటితో ఆగకుండా ప్లాటు వెనుక వైపు బస్తీవాసులు తిరిగేందుకు ఉన్న 15 అడుగుల రోడ్డులో సుమారు 5 అడుగుల రోడ్డును తవ్వి తన ఇంటి సెల్లార్‌కు కలిపి నిర్మాణం చేపట్టాడు. దీనిపైజీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బస్తీ వాసులు ఆరోపిస్తున్నారు. 15 అడుగుల విస్తీర్ణం కలిగిన రోడ్డుపై కొందరు తమ కార్లు పార్క్ చేస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు ఏకంగా రోడ్డును తొవ్వి సెల్లార్ నిర్మిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బస్తీవాసులు వాపోయారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

హైదర్‌నగర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్‌లో సమస్యలపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు సీపీఐ నాయకులు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఇదే సమస్యపై ఇప్పటి వరకు మూడుసార్లు ఫిర్యాదు చేశామని, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, ఫిర్యాదు చేస్తే కనీస స్పందన లేదని తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, కార్యవర్గ సభ్యులు కృష్ణ, శ్రీనివాస్, మనోహరచారి తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

ఇద్దరిపై హత్యాయత్నం

- పుట్టినరోజు వేడుక పేరుతో పిలిచి.. రాడ్డులతో మూకుమ్మడి దాడి
- గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు

జీడిమెట్ల,జూన్ 9(ఆంధ్రజ్యోతి): ఇద్దరిపై హత్యాయత్నం జరిగింది. పుట్టిన రోజు వేడుకల పేరుతో ఇంటికి పిలిపించి మద్యం తాగించి ఇనుపరాడ్డులతో మూకుమ్మడిగా దాడి చేశారు. పాత కక్షలను మనసులో పెట్టుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగార్జునసాగర్ జిల్లా, ఇందిరమ్మకాలనీకి చెందిన కె.ప్రదీప్‌సింగ్ (34) 15 సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చాడు. అతనికి స్పాసెంటర్ నిర్వహిస్తున్న మాయ అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి స్పాసెంటర్ నిర్వహిస్తున్నారు. ఈపరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం తెలుసుకున్న ప్రదీప్‌సింగ్ భార్య పింకీ అనేక సార్లు భర్తను వారించింది. అయినా కూడా వినకుండా షాపూర్‌నగర్ సంజయ్‌గాంధీనగర్ నివాసముంటున్న మాయతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈవిషయం తెలుసుకున్న ఆమె భర్త వెంకటరమణ... ప్రదీప్‌సింగ్‌పై పగ పెంచుకున్నాడు. ఎలాగైనా అంతమొందించాలని పథకం పన్నాడు. ఈనెల 8వరాత్రి తన భార్య పుట్టిన రోజు వేడుకల పేరుతో ప్రదీప్‌సింగ్‌ను ఇంటికి పిలిచారు. తన స్నేహితుడు సూరజ్‌సింగ్‌తో కలిసి అతను హాజరయ్యారు. అందరూ కలిసి మద్యం తాగారు. ఈ క్రమంలో ప్రదీప్‌సింగ్, సూరజ్‌సింగ్‌లను వెంకటరమణ, మరికొందరు రాడ్డులతో హత్యాయత్నానికి యత్నించారు. ఈ దాడిలో ఆ ఇద్దరు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రగాయాల పాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ప్రదీప్‌సింగ్ భార్య పింకీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

● పగలే విద్యుత్ వెలుగులు



పగలు కూడా వీధి లైట్లు వెలుగుతున్నాయి. జీడిమెట్ల డివిజన్.. హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో సోమవారం వీధి లైట్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు వెలుగుతూనే ఉన్నాయి. దీనికి కారణం సిబ్బంది నిర్లక్ష్యమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పేట్‌బషీరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) :

డిపోల వద్ద ధర్నా చేస్తాం : యూఎస్ఎఫ్ఐ

నిజాంపేట్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : పెంచిన బస్సు చార్జీలు, స్టూడెంట్ పాస్ చార్జీలను తక్షణమే తగ్గించాలని యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె. వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ యాజమాన్యం విద్యార్థుల బస్ పాస్ చార్జీలను 20 శాతం పెంచిందని పేర్కొన్నారు. ఇప్పటికే గతంలో పెంచిన బస్సు, స్టూడెంట్ పాస్ చార్జీలు వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించడానికి బస్సులను నమ్ముకొని ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఆర్టీసీ యాజమాన్యం బస్సు చార్జీల పెంపు విషయాన్ని విరమించుకోవాలని, లేదంటే అన్ని డిపోల వద్ద యూఎస్ఎఫ్ఐ ఆందోళన చేపడుతోందని హెచ్చరించారు.

పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



పేట్‌బషీ రాబాద్, జూన్9 (ఆంధ్రజ్యోతి) : పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఉన్న పలు ప్రాంతాల్లో అభివృద్ధి చేయనున్న పార్కులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. వైష్ణవి ఎన్‌క్లేవ్‌లోని 2 వేల 17 గజాల పార్కు స్థలాన్ని పరిశీలించారు. అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని హార్టికల్చర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పార్కు స్థలాలను ఆక్రమించినా చట్టరీత్యా నేరమన్నారు. ఆ స్థలా ల్లో అక్రమ నిర్మాణాలుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభ, జోనల్ మేనేజర్ రఘువీరారెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

100 ఫీట్ల రోడ్డులో .. 50 ఫీట్లు ఆక్రమణ

- మిగతా ఏరియాలోనే వాహనాల ప్రయాణం
- నిత్యం ట్రాఫిక్ జామ్
- వారానికొక రోడ్డు ప్రమాదం
- పట్టించుకోని అధికారులు
- మహాదేవపురం చౌరస్తా ప్రధాన రహదారి దుస్థితి ఇదీ..



మహాదేవపురం చౌరస్తా రోడ్డు

గాజులరామారం, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : 100 ఫీట్ల రోడ్డు అందుబాటులో ఉన్నా అధికారుల అలసత్వం వల్ల 50 ఫీట్ల రోడ్డే ప్రజల సౌకర్యార్థం ఉపయోగపడుతోంది. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం చౌరస్తా ప్రధాన రహదారిలో ఈ దుస్థితి నెలకొంది. గతంలో నూతన రోడ్డు నిర్మించాలని దీంతో ట్రాఫిక్ జామ్ ఉండదని ఎన్నో వినతి పత్రాలను సమర్పించారు. ఇప్పుడున్న ఈ రోడ్డుపై అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేసే అధికారులు, అటు తరువాత తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

ఇటీవల కైలాస్ హిల్స్ కమాన్ నుంచి మహాదేవపురం చౌరస్తాకు వస్తున్న వచ్చే లారీ, ద్విచక్ర వాహనదారుడిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వాహనదారుడు ఆస్పత్రి పాలయ్యాడు. అర్ధరాత్రి సమయంలో హైటెక్ సిటీ నుంచి గాజులరామారంలోని దేవేందర్‌నగర్‌కు వస్తున్న ఓ టిప్పర్.. మహాదేవపురం రోడ్డుపై ఆగి ఉన్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైకిస్టు అక్కడికక్కడే మృతిచెందాడు. ఇలా ఎన్నో ప్రమాదాలు జరుగుతుండగా పలువురు గాయాలపాలవుతున్నారు.

సగం రోడ్డును ఆక్రమించిన వ్యాపారస్తులు

ప్రధాన రోడ్డులోని ఒక పక్క ఉన్న రోడ్డు వాడకంలో ఉండగా మరొపక్క ఉన్న రోడ్డును వ్యాపారస్తులు ఆక్రమించి, తమ వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆపై భారీ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. వ్యాపార సముదాయాలకు వచ్చేవారు కూడా ఈ రోడ్డుపై వాహనాలను నిలుపుతారు. ఆ మేరకు ఉదయం, సాయంత్రం గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. గతంలో రోడ్డును ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే, పరిశీలించి జరిమానా కూడా వేశారని స్థానికులు తెలుపుతున్నారు. కొన్ని రోజులు బాగానే ఉన్నా మళ్లీ వారి వ్యాపారాలు రోడ్డుపైనే నిర్వహిస్తున్నారని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తి రోడ్డును అందుబాటులోకి తెస్తే ట్రాఫిక్ జామ్, ప్రమాదాలు జరగవని వాహనదారులు చెబుతున్నారు.

పూర్తి రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలి



మహాదేవపురం చౌరస్తాలో ఉన్న 100 ఫీట్ల రోడ్డును అధికారులు పూర్తిస్థాయిలో నిర్మించాలని, సగం రోడ్డులోనే వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. దీని వల్ల వారానికి ఒక ప్రమాదం జరుగుతోంది. ఈ చౌరస్తాలో రద్దీగా ఉంటుంది. ఒక సిగ్నల్ ఏర్పాటు చేస్తే వాహనదారుల వేగాన్ని నియంత్రించొచ్చు.

జగదీష్‌రెడ్డి, మహాదేవపురం



జీడిమెట్ల: అపూర్వచౌహాన్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నేతలు



కుత్బుల్లాపూర్‌లో..

సమస్యలు ఆలకించి.. పరిష్కరిస్తామని హామీనిచ్చి..

పేట్‌బషీరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జలమండలి జీఎం మాధవికి సమస్యలపై వినతి పత్రాలను ప్రజలు అందజేశారు. షాపూర్ నగర్‌లోని వివేకానంద్ నగర్ నూతనంగా పైప్‌లైన్ వేయాలని, ఇంద్రసింగ్ నగర్‌లో నీళ్ల సరిగా రావడం లేదని, చంద్రానగర్‌లో మురుగు నీటి సమస్య తీవ్ర తరంగా ఉందని తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జీఎం వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం

జీడిమెట్ల : కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్‌లో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, అవినీతికి పాల్పడుతూ, ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదని సీపీఐ నాయకులు ఆరోపించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు వినతి పత్రం అందజేశారు. రెండు సర్కిళ్ల కమిషనర్‌లు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రెండు సర్కిళ్ల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. విచ్చలవిడిగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నా, చర్యలు తీసుకోవడంలేదన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. పాడైపోయిన రోడ్లు బాగుచేయకుండా మంచిగా ఉన్న సీసీ రోడ్డుపైనే సీసీ రోడ్డు వేస్తున్నారన్నారు.

10 ఫిర్యాదులు..

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిల్ కార్యాలయాల్లో జరిగిన ప్రజా వాణిలో 10 ఫిర్యాదులు అందాయి. త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని కమిషనర్‌లు తెలిపారు.



శ్రీశైలంగౌడ్‌కు దేవాలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కమిటీ సభ్యులు

ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతా : కూన

షాపూర్‌నగర్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ప్రజాశ్రేయస్సు కోసం పాటు పడుతానని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ ప్రజలు ఆయన్ను కలిశారు. నిత్యం నియోజకవర్గం ప్రజలకు సేవచేస్తూ ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడతానన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రజా ప్రభుత్వ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవాలకు రండి

వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను ఆలయకమిటీ సభ్యులు ఆహ్వానించారు. షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. గాజులరామారం డివిజన్ ఉషోదయకాలనీలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీఅభయాంజనేయ సహిత కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

● లీకేజీ.. తాగు నీరు వృథా



వృథాగా పోతున్న తాగు నీరు

వాల్వ్‌లో నుంచి తాగు నీరు రోడ్డు పాలు అవుతోంది. రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని గాంధీనగర్ పారిశ్రామిక వాడలో ఉన్న మేకిన్ పరిశ్రమకు వెళ్లే దారిలో 300 డయా పైప్‌లైన్ వాల్ లో నుంచి ఈ నీరు వృథాగా పోతోంది. కొన్ని కాలనీలలో ప్రెషర్ కారణంగా తాగు నీరు సరిపోవడం లేదని, మరోవైపు ఈ వాల్‌లో నుంచి నీరు వృథా అవుతున్నా సిబ్బంది, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాల్ లీకేజీని అరికట్టాలని కోరారు.

పేట్‌బషీరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) :

చికిత్సపొందుతూ వృద్ధుడి మృతి



వృద్ధుడి మృతదేహం

పేట్‌బషీరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వృద్ధుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. గుండ్ల పోచంపల్లి సమీపంలో గత నెల 17న రాత్రి గుర్తు తెలియని సుమారు 70 సంవత్సరాలు వయసు గల వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని స్థానికులు గమనించారు. వారు 108కు, పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. ఇక్కడికి చేరుకున్న పోలీసులు వృద్ధుడిని చికిచికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



కాలనీలో పర్యటిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

సదుపాయాల కల్పనకు కృషి : హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని డబుల్ బెడ్‌రూమ్‌ల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గత వారం స్థానికంగా నెలకొన్న సమస్యలపై డబుల్ బెడ్ రూమ్ వాసులు ఆయనను కలిసి వివరించారు. సోమవారం కాలనీ వాసులతో కలిసి కొలన్.. సమస్యలను పరిశీలించి, కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్ రాజశేఖర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ప్రవీణ్, జయపాల్, కుమార్ యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యం



శ్రీనివాస్

పేట్‌బషీరాబాద్ , జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : మతిస్థిమితం సరిగా లేని ఓ వ్యక్తి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి కనిపించకుండాపోయాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. జీడిమెట్ల రుక్మీఎ స్టేట్‌కు చెందిన శ్రీనివాస్ (58) ఈనెల 6న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఎంతకీ రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన వారినీ, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియరాలేదు. సోమవారం పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



రంగారెడ్డినగర్ దారిలో పేరుకు పోయిన చెత్త

చెత్త'శుద్ధి' ఇదేనా?

- గుబురుగుట్ట, గాంధీనగర్, రంగారెడ్డినగర్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారం
- పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : కొంత మంది సామాజిక బాధ్యతను విస్మరించి ఇష్టానుసారంగా చెత్తను రోడ్లపై పడ వేస్తున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గుబురుగుట్ట, గాంధీనగర్ రంగారెడ్డినగర్ వీధుల్లో చెత్త పేరుకుపోవడం.. దుర్వాసన వెదజల్లడమే అందుకు నిదర్శనం. చెత్తను ఎప్పటికప్పుడు తరలించాల్సిన అధికారులు ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడంతో రోజుల తరబడి పేరుకుపోతోంది. ఈ దారి గుండా నడిచే ప్రయాణికులు కార్మికులు కొద్దిసేపు ముక్కుమూసుకొని వెళ్లవలసిన దుస్థితి. ఈగలు, దోమలు పందులు అందులోనే స్వైర విహారం చేస్తున్నాయని అధికారులకు వివరించినా పట్టించుకోవడం లేదని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గాంధీనగర్‌కు వెళ్లే దారిలో ఇది దుస్థితి